# చందర్‌ను మళ్లీ గెలిపించుకుందాం



కోల్‌సిటీ : 8వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఇంజపురి పులెంధర్, బీఆర్ఎస్‌వై నాయకులు

కోల్‌సిటీ, నవంబర్ 7: రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను మళ్లీ గెలిపించుకుందామని 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేంధర్ పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, లెనిన్‌నగర్, విద్యానగర్, వినోభానగర్‌లో మంగళవారం పెద్ద ఎత్తున గడప గడపకూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్‌వై కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈనెల 30న డివిజన్ ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటేసేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె సారయ్య, కొండ సురేశ్, మున్వర్, ప్రేమ్‌కుమార్, మేకల శ్రీనివాస్, ప్రసాద్, మల్లిక్, దుర్గాప్రసాద్, యూత్ నాయకులు దొమ్మేటి వాసు, భాను ప్రసాద్, గపూ ర్, హఫీజ్, వడ్డేపల్లి క్రాంతి, సతీశ్, చిప్పకుర్తి రాజు, ఇరుగురాల రవి కుమార్, హరీశ్ రెడ్డి ఉన్నారు.

**గూలాబీ శ్రేణుల ర్యాలీ**

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 7 : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ కాలనీ 16, 17వ డివిజన్లలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మంగళవారం రాత్రి వివేకానంద విగ్రహం నుంచి 16వ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్, లంబాడీ తండా, గోపాల్‌నగర్, 18వ డివిజన్‌లోని అల్లూరు, హనుమాన్‌నగర్‌లో వందలాది మంది గులాబీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. యూత్ విభాగం జిల్లా నాయకుడు కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, మహిళా అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్, కార్పొరేటర్లు బాదే అంజలీ దేవీ, మందల కిషన్ రెడ్డి, నాచగోని దశరథమ్ గౌడ్, కోంండ్ర స్టాలిన్ గౌడ్, గూడెల్లి రాంచందర్, ఎంఏ గౌస్‌పాషా, ఎరవెల్లి గోపాల్‌రావు, దాసరి బాలరాజు, పులి రాకేశ్, ముస్కుల అనిల్‌రెడ్డి, నాచగోని దశరథమ్‌గౌడ్, కందుల అనిల్, బుద్దార్థి బాపు పాల్గొన్నారు.

### గడప గడపకూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



యైటిల్లయిన్ కాలనీ : ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పద్మశాలీ సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

కోల్‌సిటీ, నవంబర్ 7: పద్మశాలీ సేవా సంఘం రామగుండం నియోజక వర్గ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ మేరకు గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లో గల ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ విభాగం, మహిళా విభాగం, పోపా విభాగం, యువజన విభాగాలకు సంబంధించి నూతన కార్యవర్గ బాధ్యులతో సంఘం కన్వీనర్ సిరిమల్ల జయరాములు ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం అధ్యక్షుడిగా బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా బూర్ల దామోదర్, పోపా అధ్యక్షులుగా వడ్డేపల్లి దినేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ఎస్ మూర్తి, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలుగా చిప్ప లలిత శ్రీ, అధ్యక్షురాలిగా మాటేటి మౌనిక, ప్రధాన కార్యదర్శిగా మునుకుంట్ల రజిత, యువజన విభాగం అధ్యక్షుడిగా మాటేటి సతీశ్, ప్రధాన కార్యదర్శిగా బొద్దుల వేణుతోపాటు అంతర్గాం, పాలకుర్తి, రామగుండం, 8వ కాలనీ, లక్ష్మీపురం, ఎన్టీపీసీ, పవర్‌హౌస్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ ఏరియాలతోపాటు 50 డివిజన్ల నూతన కమిటీలకు కార్యవర్గాలను నియమించారు. ఈ సందర్భంగా పద్మ బ్రాహ్మణులను సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి సంఘం పటిష్టతకు పాటుపడాలన్నారు. పద్మశాలీలు రాజకీయంగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో సిరిపురం మాణిక్యం, సుంకె లింగమూర్తి, అనుమ రాజమల్లు, సిరిపురం నర్సయ్య, బొద్దుల శ్రీనివాస్, పద్మశాలీ కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో కులస్థులు పాల్గొన్నారు.

## క్యాంటీన్ సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 7 : ఆర్జీ–2 పరిధి ఓసీపీ–3 ప్రాజెక్టు క్యాంటీన్ లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలిశ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం కృషి భవన్‌లోని క్యాంటీన్‌లో కార్మికులను కలిశారు. వారు దృష్టికి తీసుకవచ్చిన సమస్యలపై మాట్లాడారు. క్యాంటీన్‌లో సిబ్బందిని పెంచాలని నెల రోజులుగా యాజమాన్యాన్ని కోరుతున్నా పరిష్కరించకపోవడం సరికాదన్నారు.డోజర్ మరమ్మత్తులలో అవసరమైన స్పేర్ పార్టులు లేనందున మరమ్మత్తులకు ఇబ్బందులు అవుతుందన్నారు. వీటిన్నంటిపై యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఫిట్ కార్యదర్శి కొంగర రవీందర్, ఆవునూరి రాజేశం, కర్క శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, బేతి చంద్రయ్య, జెల్లా కుమార్ పాల్గొన్నారు.

## బీ థర్మల్ కేంద్రం పునరుద్ధరణ పనుల పరిశీలన

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 7: రామగుండంలోని 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో పునరుద్ధరణ పనులను జెన్‌కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య మంగళవారం పరిశీలించారు. గతనెల 23న బీథర్మల్ కేంద్రంలో జరిగిన ఫైర్‌తో పవర్‌కేబుల్ పూర్తిగా కాలి పోయింది. దీంతో ఏ మిల్లు కొంత ధ్వంసం కావ డంతో ప్లాంటులో విద్యుదుత్పత్తిని నిలిపివేసిన అధికారులు యుద్ధప్రతిపాదికన చేపడుతున్న పునరుద్ధరణ పనులు చేపట్టారు. పూర్తి స్థాయిలో పునరుద్ధరణ పనులు కొనసాగించి త్వరితగతిన ప్లాంటును ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని డైరెక్టర్ ఆదేశించారు. ఇక్కడ బీ థర్మల్ కేంద్రం ఎస్ఈ విజేందర్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ డీఈ శ్రీనివాస్‌రావు, ఎలక్ట్రికల్ డీఈ శంకరయ్య, టెక్నికల్ డీఈ బాలకృష్ణ ఉన్నారు.

## వైద్య కళాశాల ఎదుట రీల్స్‌పై విచారణ

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 7: సింగరేణి వైద్య కళాశాల కళాశాల ఎదుట తమ అనుమతి లేకుండా రీల్స్ చేసిన నృత్యకారులు వైద్య కళాశాలకు చెందినవారు కాదని దీనిపై, అంతర్గత విచారణకు ఆదేశించామని ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు తెలిపారు. మంగళవారం వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడారు. కళాశాలలో ఏలాంటి అనుమతి లేకుండా రీల్స్ చేశారని, అ నృత్యాలకు కళాశాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణకు విద్యార్థుల కళాశాల సిబ్బందితో అంతర్గత కమిటీ ఏర్పాటుతో కమిటీ నివేదికతో బాధ్యులైన సెక్యూరిటీ సూపర్‌వైజర్ సతీశ్‌ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ గైకాలజిస్ట్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ అరుణ ఉన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకుల తనిఖీలు

జ్యోతినగర్, నవంబర్ 7: రామగుండం నియోజకవర్గంలో మంగళవారం అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు అశోక్‌కుమార్ తనిఖీలు నిర్వహించారు. రామగుండం మసీద్ చౌరస్తా, బసంత్‌నగర్ చెక్‌పోస్ట్, గోదావరిఖని గంగానగర్ చెక్‌పోస్ట్ వద్ద ఎఫ్ఎస్‌టీ టీమ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ప్రచార వాహనాలను తనిఖీ చేశారు. ప్రచార వాహనాలకు సంబంధించిన అనుమతులు సౌండ్ మైక్‌సెట్‌ను పరిశీలించి సూచనలు చేశారు. అనుమతి కలిగిన పత్రాన్ని కనిపించే విధంగా వాహనాలపై అంటించాలని సూచించారు. అభ్యర్థి కరపత్రాలపై ప్రింటింగ్‌ప్రెస్ అడ్రస్, ప్రింటింగ్ చేసిన వారి పేరు, కరపత్రాల సంఖ్య వివరాలను ముద్రించాలని సూచించారు. ప్రచారం వ్యయ విరాలను పరిశీలించిన అధికారి వ్యయ పట్టికలో ప్రతి రోజు నమోదు చెయ్యనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై తగు చర్యలు చేపట్టామని ఎన్నికల నిబంధనలను అమలు పరుచాలని పేర్కొన్నారు.

## ఓటు హక్కుపై ట్రాన్స్‌జెండర్లకు అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్‌జెండర్లు

కోల్‌సిటీ, నవంబర్ 7: ఓటు హక్కు ప్రాధాన్యతపై ట్రాన్స్ జెండర్లకు అవగాహన కల్పించారు. రామగుండం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి ట్రాన్స్‌జెండర్లతో సమావేశమయ్యారు. ఈనెల 30న జరగబోయే శాసన సభ ఎన్నికల్లో ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు తమ గేయ రచన, ఆట, పాటలతో చైతన్యపరిచారు. అనంతరం ట్రాన్స్‌జెండర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెప్మా సీఓలు, జూనియర్ అసిస్టెంట్‌లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**అవగాహన సదస్సు**

జ్యోతినగర్, నవంబర్ 7: స్వీప్ ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు ఓటు హక్కుపై ఎన్టీపీసీ న్యూపోరట్‌పల్లి, పీకే రామయ్యకాలనీ, అంతర్గాం టీటీఎస్, గోలివాడ, పెద్దంపేట గ్రామాల్లో ఓటరు అవగాహన సదస్సులు నిర్వహించారు. కళాకారులు ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూపరాణి, ఆర్పీలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.



కేక్‌కట్ చేస్తున్న ఎన్టీపీసీ సీజీఎం, జీఎంలు, అధికారులు

## ఎన్టీపీసీ రైజింగ్‌డే వేడుకలు

జ్యోతినగర్, నవంబర్ 7: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టీపీసీ 49వ ఆవిర్భావ వేడుకలు మంగళవారం రామగుండం ఎన్టీపీసీలో ఘనంగా జరిగాయి. వేడుకలకు రామగుండం ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ కేధార్ రంజన్ పాండు పాల్గొని ఎన్టీపీసీ పరిపాలన భవనంలో అవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడారు. దేశీయ అవసరాలతో పాటు ఎన్టీపీసీ ఆర్థిక అభివృద్ధిలో సాధించిన విజయాలు, ఎన్టీపీసీ పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ నుంచి ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ వర్చువల్ ద్వారా ఎన్టీపీసీ పురోగాభివృద్ధి ప్రసంగాన్ని తిలకించారు. అంతకుముందు సీజీఎం ఉదయం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో రైజింగ్‌డే మార్నింగ్ వాక్‌కు జెండా ఊపి ప్రారంభించారు. టౌన్‌షిప్‌లోని ప్రధాన వీధుల మీదుగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, దీప్తి మహిళా సమితి సభ్యులు మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఇక్క డ ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నతాధికారులతో పాటు ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్

కోల్‌సిటీ, నవంబర్ 7: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు మంగళవారం అన్నప్రసాద వితరణను క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మీ గోపాల్ రావు హాజరై ప్రారంభించారు. కష్టాల్లో ఉన్న వారికి లయన్స్ క్లబ్ ఉందన్న ధైర్యం తీసుకవచ్చామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బంకకళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.